ఓమ్.

సచ్చిదానందగురవేనమః.

దైవస్వరూపము జెందిన.

వేమన్న యోగీశ్వరుల చరిత్రము.

స్వానుభూతి రసావేశముగా.

లోకోపకారంబుగా చెప్పిన ౧౦౦ - పద్యంబులకు

తాత్పర్యంబులు.

శ్రీమాన్ - బాలస్వరూపానందస్వాములవారి

పౌత్రుడైన,

యన్. వి. యస్. కందసామిదాసుచే

వ్రాయబడి,

చెన్నపురి,

ఇట్టా - పార్థసారధినాయనివారి

స్వకీయ.

శ్రీపద్మనాభవిలాస ముద్రాక్షరశాలయందు

ముద్రింపించి ప్రచురింపబడియె.

1907.

வேமன்ன பத்யம்.

ఓమ్.

సచ్చిదానందగురువేనమః.

వేమన్న యోగీశ్వరుల చరిత్రము.

ప్రశిద్ధిజెందిన భరతఖండమునకుదక్షిణభాగంబుననోదావరి, కృష్ణా హానదులకు మధ్యలో మచలీబందరుజిల్లాతోచేరిన కొండేటిదుర్గమను త్రమునకు రాజుగాయుండిన అన్నవేమన్నయనువారి సహోదరులైన శ్రీవేమన్నయను యోగీశ్వరుల చరిత్రము.

పెద్దవేమన్న రెడ్డియనువారు కొండేటియను పర్వతమున వశించు లను ధర్మశాస్త్రప్రకారమువంటలయందుకప్పముపుచ్చుకొని మనునీతి క తల్లితండ్రి బిడ్డలనుగాచునట్లుగా కాపులనుగాపాడుచువచ్చెను.

వెఱ్ఱివేమన్నయనువారుఅధిపతియొక్కకనిష్ఠసహోదరులు గనుకే పాట లేక వేశ్యామోహము యధికరించిదానియొక్కమోహపాశంబున - వివాహము లేక వెరచి యది యడిగినంతయు తప్పక యిచ్చుకొని త్రింబగళ్ళున్ను దానికి ఊడిగముచేసుకొని యుండెను.

ఆవేశ్యయున్ను వెఱ్ఱి వేమన్నను ఫకీరుగా జేయవలెనని తలంచి యింటియందుండుఆభరణములుయంతయుంగొనిరమ్మనిబోధ బెట్టుచు న్నయున్నుయింటియందుండుఆభరణములన్నియుతప్పకదొంగలించుకొ చ్చియిత్తురు వీరియొక్క అన్నభార్య వీరిని చిన్నప్రాయమందుండి లాగు పెంచినదానివల్ల వీరు యేది యడిగినప్పటికిన్నితప్పక యిచ్చుకొని పాడుచువచ్చెను.

ఒకదినంబున వేశ్యవేమన్ననుజూచిఓ వెమన్నా ! నీవువివాహాది నేనా

కంఠహారము ధరించియుండు ముత్యాల హారమును గొని వచ్చిన యెడల నా యింటికి రావచ్చును. లేని యెడల నా ఇంటిత్రోవ రాకూడదని ఆజ్ఞ పరచి యతి శీఘ్రముగా తెమ్మని పంపెను. వేమన్నయు దానికి తగుబాటిబుద్ధులుచెప్పియు అది వినినదానివల్ల తనకు యేమియు తోచక ఓభగవంతుడా! యిఖ యేమిచేయుదును కంఠము పండు ముత్యాలహారము నేనెట్లుదొంగిలించుకొని తెత్తును నాయొక్క వదినెగారి కంఠంబున యెప్పుడునుండు వస్తువుగదా నేనడిగితె యిచ్చునా యిదియో ముత్యాల హారము యియ్యక రాకూడదనిచెప్పెను. యిక యేమి చేయుదును యని. మనోవ్యాకులము జెంది తనయింటికి వచ్చి యొకమూల చూచి దుప్పటి ముసుకుగప్పి అన్నము తినక శయనించుకొని అదియేచింతగానుండెను.

ఇట్లుండగా వదినగారు బంటులను బిలచి యేలయింక రాత్రి వేమన్న అన్నముతినుటకుఇంటికిరాలేదు వేశ్యఇంటిలోబోయి చూచిరండనిపంపగా బంటులు బోయి అచటచూచి యతని వెతకి గానక యితను శయనించియుండు చోటుకనిపెట్టి దేవికిచెప్పిరి అంతలో వదినగారు వీరుండు చోటునకువచ్చి వీపిముసుకును తీసి తట్టిలేపి నీకేల అన్నముతినకయున్నావు యనియడుగగా వేమన్న యేదియుచెప్పకమౌనముగాయుండెను యింతలో వదినగారు అబ్బాయి నీకేమికావలెను అది నావల్లసాధ్యమైతె యిచ్చెదను చెప్పుము అనియడుగగా వేమన్న అమ్మా! నీయొక్కకంఠహారము యిచ్చితె అన్నముతిందును లేకపోతే తినను అవేశ్యయున్ను కంఠహారము తెచ్చిగాని రావద్దని ఆజ్ఞపరచెను అట్లు లేని ఎడల నాయింటికి రాకూడదు యని చెప్పెను గనుక ఆ కంఠహారము దానికి ఇచ్చివేసి దానితో సంతోషముగాయుందును లేనియెడల నాప్రాణము ని వృథబోనిచ్చెదను యని చెప్పెను.

ఈ సంగతి వినిని యితనికుండు వేశ్యామోహము తెగగోయుటకు యిది మంచిసమయము అని తనలో యెంచుకొని అబ్బాయి నీవు అడిగినట్లు యిచ్చెదను అయితే నేజెప్పినట్లు యీహారము యిచ్చెదనని నాకు సత్యముగా బాసచేయుము యని చెప్పెను అంతలో వేమన్న అలాగే యిచ్చెదను యని సత్యము చెప్పెను.

అయితే యీ హారముగొనిపోయి దాని నిర్మాణంబుగా రమ్మని హారము తెంపికూటమంతయుచల్లి వేసి దానియేర్పరచియెత్తుకొనుమని చెప్పుము యని చెప్పి ఆరముతీసి చేతికిచ్చెనుఆతక్షణమేగొనిపోయి వేశ్యనుబిలచి నిర్మాణంబుగారమ్మని యీఅరమును తెంపిచల్లి దీనియేర్పరచి యెత్తుకొమ్మనిఅజ్ఞవరచెను. అలాగేవేశ్య వంగియేర్పరచగామర్మస్థానముమజూచి ఛీఛీ యివియేమినాల్గు కాళ్ళజంతువులకుండులాగు యున్నదని వెరచి యేమియు జెప్పక తనయింటికివచ్చి వదినెగారికి నమస్కారముజేసి తల్లీ! నాకామమును వెరచ జేసిన తల్లిగదాయని యనేకవిధములుగాధ్యానించియిల్లు వాకిలివిడచిపిచ్చి పట్టినట్లు తిన్నలమీదయున్ను బురదలయందున్ను శయనించుకొని కాల ముగడిపెను యిట్లుండగా యొక్కదినంబున తనయింటికి వచ్చి తనవదినె యొక్క కుడిస్తన్యముపైతనగోటివల్ల రక్తమువచ్చునట్లు గీచిపోయెను ఇవి యందరున్ను చూచి వారిని దూషించనయిరి. యింతలో ఆ పతివ్రత వారిని చూచి మీరు వారిని దూషించబోకు వారు యొక కార్యమును గురించి చేసినారు అని తన పురుషుండు మొదలయిన వారికి ధైర్యంబులుచెప్పి ఇట్లుండగామూడు దినంబులు తాళి యాపతివ్రతజలముఎత్తుకొని రాబోయెను యచటయొక నాగసర్పముయీ పెనుగరచివిషమెక్కి మూర్ఛజెందెను యీవింతనుయచటయున్న వారందరున్ను చూచి యీమె చచ్చిపోయెనని యేడ్వనారంభించిరి యింతలో వేమన్నగీచినద్వారంబుగా విషమంతయునువచ్చి కొంతసేపటికి తెలివిరాగా తెలియగల్గి వారినిజూచి చూచితిరా నిటికిగురించివారు యీ కార్యంబు చేసినయిరియని తనవారికిన్ని తనపురుషునకున్ను చెప్పి యిల్లుచేరెను

కొన్నిదినంబులకు వేమన్న తనమహిమ నందరికిన్ని బయలుపరచవలెనని తలంచితనఅన్నగారి వద్దఒక కాశిభూమి యిసిమ దకు నరిషణములువంటచేయు గాపీనుయేటిపుచ్చుకాయ వంటచేయనారంభించి యీసంగతిఅన్నగారువిని తనభార్యనుజూచి యొక్కవారిని పిలిపించ యుచున్నాడు నీవున్ను వాడున్ను భోజనం చేయుడు అని చెప్పగా ఆ పత్తివ్రత తనపురుషుని

జూచి వారిని హేళనము చేయబోకుము వారు వాటినించి ఫలములేక ఆశౌర్యము చేయబూనరుయనితగు నైనమాటలు చెప్పియుండెను.

ఇట్లుండగా ఆ యేటిపుచ్చకాయలు ఫలితమునకు రాగానే యొకదినంబున యొక ముసలిది ఆమార్గంబుగా బోయెను ఆ ముసలిదాని వేమన్న జూచి ఓ ముసలిదానా యెక్కడికి బోతున్నావు అని యడుగగా అయ్యా! నేను కూలిపని చేయబోయెదనని చెప్పెను ఆమాటలు విని వేమన్న నావద్ద నీ యేటిపుచ్చకాయలు గోసిన యెడల కూలి యిచ్చెదనని చెప్పెను ఆమాటలకు సమ్మతము జెంది ముసలిది ఆ యేటిపుచ్చకాయలను సాయంత్రము వరకు గోసి వేసి కూలి యడిగెను వేమన్న మహానుభావులుగనుక తన చేతివల్ల యొక కాయను నెత్తి కూలి యిచ్చెను ఆ కాయ పుచ్చుకొని ముసలిది చింతాక్రాంతంబు జెంది తన ఇంటికి వచ్చెను ఇంతలో దాని యొక్క పుత్రులు యెదురుగా వచ్చి అమ్మా! యేల వ్యాకులముగా యున్నావు కూలి యెచట యున్నది కూలి లేదా యని యడుగగా ముసలిది నా కొమాళ్లారా! నేను తెలియక వెర్రి వేమన్న వద్ద కూలిపని చేయనైతిని కూలికిగాను యీ పుచ్చకాయ యిచ్చినారు యని వారి యెదుట వేసెను వారిలో యొకడు యధిక కోపము జెంది వేమన్నను దూషించి ఆ కాయను యెత్తి యింటి యందు విసరి గొట్టెను అంతలో కాయ బగిలి లోపలనున్న విత్తులన్నియు స్వర్ణమయంబుగా చెదరిబడెను యీ వింతను జూచి ఆశ్చర్యంబు జెంది మరుచటదినము ఇంటి పనులు దీర్చుకొని యూరంతయున్న బోయి కాయలు గోయనైరి యపుడు వారికి తెలియకుండగా వెన్కొకరు నాలుగు కాయలు దొంగలించి పెట్టుకొన్నారు కూలికిగాను వేమన్న యొక్కొకరికి యొక్కొక కాయను యిచ్చిపంపిరి॥

వారందరున్నూ వారివారి యిండ్లకు వచ్చి దొంగలించిన కాయలను గొట్టిచూడగా యవి యన్నియు వట్టిబిత్తనములుండెను వేమన్న చేతివల్ల యిచ్చిన కాయ మాత్రము స్వర్ణమయంబుగా యుండెను యీ వింతలు చూచి ఆశ్చర్యంబు నొంది ఆ పర్యాంతాసార మందున్న వారందరున్నూ కాయ గోసి బ్రతుకుచుండిరి.

ఈలాగు కాయల తను గోసి కొంచమున్ను కుప్పలుగా బోసి వేమన్న తన యింటికి బోయి తన వదినెగారైన చూచి అన్నగారిని యచటికి రమ్మని చెప్పెను. అలా!

గేఆవృత్తమరాలు సమ్మతము జెందెను యింతలో పెద్ద వేమన్న రెడ్డిగారుకొ
లువుచావడివిడచియింటికిరాగా నే వారినిచూచి వేమన్న చెప్పినసంగతిచెప్పిపొ
మ్మనెను. అన్నగారు యధిక హేళనముచేసినారు యేటిపుచ్చ కాయలు గావ
లసినది లేదునీకున్న వానికిదాపిచ్చిపట్టితిరిగెదరు నేనుపోజాలనుయన [illegible]రి.

ఇంతలో ఆవృత్తమరాలు వారికిఉపచారవార్తలు చెప్పిపంపెను. ఇం
తలో అన్నగారు రావడముచూచి యెదురుజెంది వారిని బిలిచుకొనివచ్చి యీ
పుచ్చకాయగుప్పలను తనచేతివల్లయింటి యొక గుప్పను మీరుయెత్తుకొను
మురొకటిని దానధర్మంబులు చేయుము యనిచెప్పెను యీమాటనువిని
సంతోషముజెందియొక కాయను యెత్తి వగలగొట్టిచూచెను వాటియందు
వుండుస్వర్ణవిత్తనములు జూచిఆశ్చర్యంబుజెంది వారు మహానుభావులని
యెంచి ధ్యానముజేసి వారిఆజ్ఞప్రకారముయొకటి దానధర్మముచేసియొకటి
తానెత్తుకొనెను వారుయేమిచెప్పినప్పటికిన్ని వారికిఅభ్యంతరము లేక నడచు
కొనియుండిరి.

కొన్నిదినంబులుతాళి వారున్ను వారిభార్యయున్ను శివలోకప్రా
ప్తిజెందిరి వేమన్నస్వాములప్రభావము యెల్లచోటను ప్రశిద్ధిజెందెను వీరుకు
ప్పలయందున్ను మిట్టలయందున్ను యింటితిన్నెలమీదయున్ను కాలువలందు
న్ను బురదలయందున్ను బొర్లుకొనివాక్కునందొచ్చినట్లు పద్యములను చెప్పు
కొని కొన్ని గుప్పయుంచబడియుండిన పెంకులమీదయున్ను వ్రాసుకొని
యుందురు వీరుచేసిన పద్యంబులు బ్రహ్మకున్ను లెక్కబెట్టుటకుసాధ్యబడ
కాలదనగా మనుష్యులకు సాధ్యపడ తరముయగునా ప్రతిపద్యమున్ను నా
నావిధభావములుగాయర్థములు దెల్పుచున్నది. కొద్దిదినంబున వేమన్నస్వా
ములుఅణిమాదిచిత్తులనుయాడిలో కోపకారముగా పద్యములు చేసిమరిగిరి.

ఈవేమన్నస్వాముల మహిమలుఅనేకముకద్దు వాటియంతయువివిస్త
రించిచెప్పుటకు గ్రంథము విస్తారమగునని సూక్ష్మముగా వ్రాయనైతిని.

అయ్యా! మహాసముద్రమునకు ముందొక చిన్న కాలువ బోలుల
అనేకవిద్యాప్రతాపపాండిత్యము జెందిన కవిశిఖామణులకుముందు వ్యాక

రణసూత్న్రంబెరుగని నేను లోకోపకారముగా వేమన్నమహానుభావులుజే సివపద్యంబులలో నూటికితాత్పర్యంబు వ్రాసియున్నాను వాటియందుఅక్ష రభేదములున్న పదభేదములనుజూడక హంస యేలాగు నీరును వేరుపరచి పాలును త్రాగుచున్నదో ఆలాగు సత్తులనుచేకొని అసత్తులను క్షమింతురని ప్రార్థించుచున్నాడను.

ఇవియిట్లుండగా వ్యాకరణలక్షణంబుగ తాత్పర్యంబు వ్రాసినయెడల ఆభావము విద్వాంసులకేగాని పామరులకు ప్రయోజన పడజాలదు అవియో జ్ఞానకాండముగనుక బాలురుచదివినప్పటికిన్ని సందేహము లేక దెలుసుకొను టకు తాత్పర్యంబు వ్రాయనైతిని.

ఈపసిబాలుడు వేమన్నమహానుభావుల కటాక్షమువల్లనున్ను నా గురుపీఠంబయిన సోమనాథమహానుభావులకృపవల్లయున్ను శ్రీమాన్ బాలస్వరూపానందస్వాముల అనుగ్రహమువల్లనున్న పెద్దలదర్శనంబువల న తెలిసినంతమాత్రము తాత్పర్యము వ్రాయనైతిని.

యిట్లు,

శ్రీమాన్-బాలస్వరూపానందస్వాముల

పాత్రుడైన.

యన్. వి. యస్. కందస్వామిదాసుడు.

ఓమ్

శ్రీ పరబ్రహ్మణేనమః.

వేమన్న పద్యములున్ను

వాటి తాత్పర్యములు.

శ్రీకరంబుగ వేమన్న జెప్పినట్టి । పద్యముల నెవ్వరైన నిపఠన సేయు।
నట్టి పురుషుండు మునమున నిట్టిదనుచు। జెప్పరానట్టి వస్తువు జేరు వేమా

తాత్పర్యము.

సత్యజ్ఞానానంద పరబ్రహ్మస్వరూపమై మాయారహితులై -తత్త్వ-మ-సి-యను శ్రుతి - యర్థమును లక్ష్యార్థముగా యనుసరించిన వారైన వేమన్నానందగురువులవల్ల స్వానుభూతి రసావేశమువల్ల లోకోపకారముగా ప్రసిద్ధిపరచిన పద్యములు పఠియింప మనుష్యులై నానుసాధనసంతుష్టియనే సంపత్తుతో - యనగా (నిత్యానిత్య వస్తువివేకము సుఖముక్తులై యనేక భోగవిరాగము సమాదిషట్క-సంపత్తి మోక్షఇచ్ఛ) తాపత్రయముల అనుసరించి మాయ గుణంబుల గోసి భక్తివైరాగ్యమును చేకొని. శ్రద్ధతో వాక్యార్థముగా చూచక లక్ష్యార్థముగాయనుసరించిన జీవన్ముక్తులై మనోవాక్యమునకు యందని (శ్రవణ-విచారణ-ధనమాసి -సత్తువాభక్తి-సంసక్తి - నామిక - పదార్థగుణము) యనుజ్ఞానభూములకు మేలైన పదవి ముక్తిగలిగి సచ్చిదానందస్వరూపులై ప్రసిద్ధి చెందుదురు.

ఈపద్యమునందు (శ్రీకరంబుగ) యని చెప్పుటవల్ల యెన్నడు చెడని స్థితియందుందురని యర్థము. జ్ఞానాచార్యులందరు అధికారియెవరో? వానికి మాత్రము వేదాంత విచారణ కావలెనుగాని యితరులు యనుసరించరు

అటయోగమనగా (యమము - నియమము - ఆసనము - ప్రాణాయామము - ప్రత్యాహారము - ధ్యానము - ధారణము - సమాధి) యనియెనిమిది భాగములుగాయున్నది.

రాజయోగమనగా (తారకము - సాంఖ్యము - అమనస్కము) యని మూడువిధయోగములుగాయున్నది. యీరాజయోగమునే పరిపూర్ణఅఖండానందసిద్ధియనబడును.

(వేమన్నానందస్వాములపై జెప్పినవియేమనగా) నాల్గువిధకర్మములను గోసినట్టి మహానుభావులుగనుకస్వయంప్రకాశంబైనబుద్ధినాయమై స్వప్రకృతిస్వరూపమువరకు చెప్పినట్లుగానే బయలుపరచినారు నామరూప క్రియలుప్రకృతిలేకజ్ఞానమునకు లేవు.

౧. శివకవులకు నవకవులకు।
శివభక్తికి తత్వమునకు చింతామణికిన్।
శివలోక బ్రహ్మములకును।
శివునకుగురువునకు శరణుచేయుదు వేమా॥

తా॥ ఆత్మానందస్వరూపమునేమాచునట్టి సత్పురుషులకున్ను మాయయనుప్రపంచసుఖమునువిడచినిష్కళంకముగా బ్రహ్మమునే ధ్యానించు జ్ఞానులకున్ను ఆత్మానంద శ్రద్ధకున్ను యదార్థస్థాపితమునకున్ను పరోక్షజ్ఞానమునకున్ను బ్రహ్మానందమను నిత్యసుఖమును యనుసరించిన మహానుభావులకున్ను అఖండపరిపూర్ణ సచ్చిదానంద స్వయంప్రకాశంబైన పరమాత్మస్వరూపమునకున్ను మేలైనస్థావరమునకు శృతి యుక్తి, అనుభవమువల్ల ప్రసిద్ధిపరచినట్టి ఆచార్యులకున్ను, త్రికరణశుద్ధిగలిగి వందనముచేయుచున్నాను యనిభావము.

(శివకవులకు) ఈలాగుచెప్పుటవల్లకొందరు. శివునియొక్క భక్తులని అయర్థముచెప్పుదురు. శివుడనుపదమునకుమంగళకరము లేక పరమా

నందస్వరూపమును బొందియుందురని తెలిసికొనుడు.

తే. శ్వేమునయను యోగి వెలసె లోకములోన।
పూజలిమ్ము పుణ్యపురుషులార।
పూజలిడినయంత భుక్తిముక్తులనిచ్చు।
విశ్వదాభిరామ వినర వేమా॥

తా॥ ఈశ్లోకమున వేమన్న యను యోగీశ్వరులు యందరికిన్ని తెలియునట్లు తన స్వానుభవమును రహస్యార్థము లంతా తెలియపరచితా నున్ను అలాగే మొదట మార్గమును యనుసరించి వాటి విషయాదులను తామర ఆకులాగు అంటకుండక అనుభవించి వాటి దుష్కార్యములను తెలియపరచి వాటినివదలి వైరాగ్యాభ్యాసంబులను అనుసరించి వాటివల్ల లభించు అనుభూతి చిత్తగుణములను బయలుపరచి నిష్కళంక సమాధియొక్క గుణములను అనుసరించు మాత్రము గలుగు చిత్త పరిభావములనుచూపి యున్నారుగనుక ఓ జ్ఞానులారా! వారిని పరమచైతన్యస్వరూపముగా మనోపూజలు చేయుము - అట్లునునో పూజలు చేసినయెడల యిహపరసౌఖ్యములిచ్చి ముముక్షులను జీవన్ముక్తులుగా జేయుదురు

(విశ్వదాభిరామ వినుర వేమా.) యను చరణమునకు లోకమును రక్షించుపరమాత్ముండగు మనోహరమైన ఓ వేమన్నా వినుముయని కొందరు ఆమునుకు లోకములనుసృష్టించిన సర్వస్వరూపుడైన ఓరామా - వినువేమా - యని యిక కొందరు తాత్పర్యము చెప్పుచున్నారుయీరెండుయర్థములున్ను యోచించుయెడల ఒకటియగువిత్యాసముబరలేదు ఎట్లనగా, వీరు (బ్రహ్మజ్ఞాని గనుక సృష్టించుట - రక్షించుట - చెరుపుట) యను మూడు గుణంబులున్న పరమాత్మస్వరూపముయొక్క కార్యముగనుక వీరివద్దన్ను గలిగియున్నదని యందరికిన్ని తెలియునట్లు (విశ్వ దాభిరామ) యని దాని ప్రసిద్ధిపరచియున్నారు. (వినురవేమా) యనుటవల్ల నామరూప క్రియలు ప్రకృతిపంచకంబును యనుసరించి బయలుపడిన దానివల్ల ఆ ప్రకృతి తన్ను

జ్ఞానములేనివానిగా చేయును యనువదములాను అప్పుడప్పుడు ప్రకృతి యైనమనస్సునకు జ్ఞానమైనఆత్మజ్ఞానమున్ను గలుగ జేసుకొని వచ్చినట్లు చెప్పుతున్నారు.

3. ఆత్మశుద్ధిలేని యాచారమతియేల।
బాండశుద్ధిలేని పాకమేల।
చిత్తశుద్ధిలేని శివపూజయేలరా।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ ఆత్మా అనాత్మా యని క్రియలు తెలియక యీముట్టు దేహమునుజలమువల్ల శుద్ధిబరచిమతసంబంధమువల్లతనకు లేనట్టి ఆచార్యములను అనుసరించుటవల్లతనకు గలుగుప్రఖ్యాతియేమి? విషయానందమ్ముపై బడునుగానివిడిచిపోవునా! పాత్రములను లో భాగము శుద్ధిపరచి వంటకముచేయుటవల్లవంటకమురుచిపక్వమగునా! యెకప్పుడున్ను రుచిపక్వపడదు చిత్తశుద్ధియనగాచిత్తమునందనుసరించకవాటిదోవగావిడచిపెట్టిఈశ్వర పూజలు బైరంగముగా చేయుటవల్ల కలుగు ఫలితమేమి లోకులవల్ల ప్రశిద్ధిగాని మోక్షదాయకముకలుగునాగనుకయెట్లుబాండమునులో భాగముశుద్ధిపరచకవండునట్టివంటకమురుచిపడదో ఆలాగులోశుద్ధిలేక ఆచార్యములుఅనాచార్యములుగలవి మనస్సువల్ల చేయునిపూజలు చేసికొన్నను నిష్ప్రయోజనము.

ఆత్మశుద్ధికలిగిన వారికి ఆచారములు పనిలేదు. మానో పూజలుచేయువారికిశిలలవల్లప్రయోజనములేదు.

౪. కల్లగురుడుకట్టు నెల్లకర్మంబులు।
మధ్యగురుడుకట్టు మంత్రచయము।
ఉత్తముండుకట్టు యోగసామ్రాజ్యంబు।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ ఈప్రపంచమందు మూడువిధములైన ఆచార్యులు యుంటున్నారు అవియేవియనగా, మతాచార్యులు తనకు లేనట్టి అనుష్ఠానములంతయు అనురించవలయునని వరులకు దిట్టపరచి దాను మోక్షదాయకుడు కావలెనని నయిటుచేసిన యెడల యింద్రపురము బ్రహ్మపురము తనకు లభించునని చెప్పి గావలసిన ద్రవ్యములు అపహరించుకొని తాను చెప్పినదిగాక తన్ను అనుసరించినవారిన్ని చెరచి తాను వారివల్ల పూజింపబడ్డవాడై యుంటుడు అటువంటి వారు వేషధారులని యెరుగవలెను.

ఇక కొన్ని ఆచార్యులు మంత్ర యోగములను మాత్రము కామితార్థముగా ఉపదేశించి వాటివల్ల మోక్షము లభించునని బోధింతురు వారిని మధ్య ఆచార్యులని తలంచవలెను. కారణ ఆచార్యులు యీ ప్రకృతి మాయా స్వరూపమని వీటివల్ల చేయు కర్మములు తనకు లభించవనిన్ని ఆత్మజీవైక్యసంధానము సాధించికొనవలెనని ఉపదేశించి వత్తురు సద్బోధకులను జ్ఞానాచార్యులని చెప్పుదురు.

౫. నిక్కమైన మంచి నీల మొక్కటి చాలు।
తళుకు బెళుకు రాళ్ళు తట్టెడేల।
చదువు పద్యమరయ చాలదా యొక్కటైన।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ నిష్ప్రయోజనమైన రాళ్ళు యొకగంపెడు పెట్టుకొని యుండుటకై నాయధిక వెలగలిగిన వజ్రము యొకటుంటె బాగుగదా అలాగే యనేకవిధమైన శాస్త్రములను చదివి యనేకవిధ క్రియలు చేయుటకై ననుజ్ఞానమును లుగజేయు యొకపద్యమును చదివి వాటిగుణమును తెలుసుకొని అదేలాగు డచిన యెడల బాగుగదా.

౬. ఉప్పు కప్పురంబు నొక్కపోలిక నుండు।
చూడ చూడ రుచుల జాడ వేరు।

పురుషులందు పుణ్యపురుషులు వేరయా।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ ఉప్పుయున్న కర్పూరమున్ను జూడగా రూపమున నొకటిగా యుండినను వాటివాటిగుణాభేదములు చూడగా వేరుగాక నుంచబడును. కనుక గుణంబుచూచి యెరుగవలెను.

౭. ఆడువారికన్న నర్థంబు పొడకన్న।
సారమైనరుచుల చెవులుకన్న।
అయ్యకాంతలకైన నాశలుపుట్టవా।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ స్త్రీలను దర్శించినాగాని ధనమును జూచినాగాని రుచిగలిగినపదార్థగుణములను చెవులార విన్నను పరిమాయలను గోసి నిష్కళంకమైన నిష్ఠానుసారము సమాధిపూజలు జేయునట్టి యోగీశ్వరులైనను మనస్సు చలించును గదా కేవలము కర్మక్రియలలో బద్ధమనుష్యులు చలించుటకు యేమైన భీతి యుండునా యిది యెట్లనగా.

శ్లో॥ విశ్వామిత్రపరాశరప్రభృతయో వాతాంబుపర్ణాశనా।
స్తేపి స్త్రీముఖపంకజం సులలితం దృష్ట్వైవ మోహంగతః।
శాల్యన్నం సఘృతం పయోదధియుతం యే భుంజతే మానవా।
స్తేషామింద్రియనిగ్రహో యది భవేత్ వింధ్యః ప్లవేత్ సాగరే।

తా॥ యనగా రాజభూపాలుండైన విశ్వామిత్రుడు మాయకర్మంబులను వెరచి జ్ఞాననిష్ఠానుసారమందు పూజ్యుడై ప్రసిద్ధిజెందినవానికైనాను సకలమాయను వెరచుటకు సాధ్యపడలేక మేనకవలలో జిక్కి భంగంబుజెందెను మానుష్యునికెంతమాత్రంబు గనుక మాయవందెనుండి మోక్షదాయకుడైన మొక్షలమహాప్రసిద్ధిజెందుతురు.

౮. తామసించిచేయఁదగదెట్టికార్యంబు।
వేగిరింపనదియు విషమగును।
పచ్చికాయదెచ్చి పడవేయఫలమౌనా।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ వృక్షమందుండుపూపిందెలనుగోసిపండబెట్టగాపండుగాకుండక ముదిరిపోవును. లేక చెట్టునందెపండేవేని కాసియుంటే పండినపిమ్మట వాటినిపక్షులు మొదలైనజీవరాసులుతినిబోవునుగనుకదోరకాయగాయుండునప్పుడేగోసి పండబెట్టగామనము తినుటకుఫలితమగును యీరీతిగానేపకార్యమైనాను తామసించిచేయగాప్రయోజనబడును యోచించకశీఘ్రముగను ముగించవలెనని చేయుకార్యము నిష్ప్రయోజనముగలిగి భంగముజెందును గనుక యేకార్యమున్ను యోచించిచేయువలెను.

౯. నీటిలోనయోడ నిగడితిన్నగఁబ్రాకు।
బైటమూరడైన బ్రాకలేదు।
నెలవుతప్పుచోట నేర్పరికొరగాడు।
విశ్వదాభిరామవినుర వేమ॥

తా॥ జలమునందుబోవునట్టియోడగాలి లేకపోయినను మెల్ల మెల్లగా బోవును ఆయోడనేలయందు అధికగాలికొట్టినాను యొకమూరడైనాను నడవసాగదు ఆలాగే మనుష్యులు యెంతసామర్థ్యము గలిగి యుండినాను చోటుతప్పినయెడల వారియొక్కసామర్థ్యము యొకప్పుడున్నుసాధ్యపడజాలదు.

౧౦. పందిపిల్లలీను పదియునైదింటిని।
కుంజరంబులీను కొదువ మొకటి।
ఉత్తమపురుషుండు నొక్కడేచాలదా।
విశ్వదాభిరామ. వినర వేమ॥

తా॥ పంది నెలకు పదునైదు పిల్లలు వేసియున్న సుఖం బేమి ఏనుగ నెలకు యొక పిల్లనుయీనును దానివల్లయనేక ప్రయోజనములు గలుగును పంది యనేకపిల్లలు వేసియున్న నిష్ప్రయోజనము యీలాగు మూఢులు యెంతమంది (జ్ఞానహీనులు.) యిటువంటివారు యధిక ద్రవ్యము గలిగి బుద్ధిచాతుర్యముగల పురుషుండు యొక్కడుండిన చాలును యని భావము.

౧౧. ఎరుగువాని దెలుప నెవ్వడైననుచాలు।
మొరుల వశము గాదు మోగు దెలుప।
ఏటివంక దెలుప నెవ్వరివశమయా।
విశ్వదాభిరామ వినర వేమా॥

తా॥ బుద్ధి శాలులకు యేదైనా జ్ఞానము తెలియ జెప్పుటకు యెద్ద కసులభము అయితే యేటియొక్క వంపును దిట్టబరచ యెవరి తరమౌను యీలాగే మూఢులకు జ్ఞానము బోధించుటకు యీశునికైనా తరముగా నేరదు.

౧౨. అల్పుడెప్పుడు బల్కు నాడంబరముగాను।
సజ్జనుండు బల్కు చల్లగాను।
కంచు మ్రోగినట్లు కనకంబు మ్రోగునా।
విశ్వదాభిరామ వినర వేమా॥

తా॥ మూఢీకులు యేకార్యమున్న తాను చేయులాగు ఢంబముగా మాట్లాడి భంగము జెందుదురు సజ్జనులు యేకార్యములున్న తామసించి చేయుదురు వాటివల్లవారికి ఖ్యాతిగల్గును యెట్లనగా కంచు శబ్దించునట్లు బంగారు శబ్దించునా యనియెరుగవలెను.

౧౩. గంగ పారుచుండు కదలని గతితోడ।
మురికి కాల్వ పారు మ్రోతతోడ।
చాల వోర్చినట్లు యధముడోర్వగ లేడు।
విశ్వదాభిరామ వినర వేమా॥

తా॥ గొప్పయేరు యధిక ప్రవాహముబారునప్పుడు యేశబ్దమును లేకుండగా బారును చిన్నకాలువలకు వెల్లువబారగా అట్టగానము జెందిగోష్టముతో బారును అలాగే దాతృత్వముగలిగిన సత్పురుషులకు యేమిచెప్పినాను శాంతము జెందుతురు మహాధీశులు నిరంతరముకోపంబు జెందుతురు. దృష్టాంతరమెట్లనగా (శ్లో॥ దుర్జనం ప్రథమంవందే। సజ్జనం తదనంతరం। గుదప్రక్షాళసంపూర్వం। ముఖప్రక్షాళనంతరం॥) యను లాగు సజ్జనునికి తనకార్యంబెల్లతీర్చుకొనిపిమ్మటవందనంబొసగిన శాంతింబగును దుర్జనునికి ముందుగా వందనం బొసగవలెను. యెట్లనగా నిదుర లేయగానే ముందు గుదము శుద్ధిపరచి పిమ్మట ముఖము శుద్ధి పరచెదము గనుక దుర్జనుడు గుదమునకు సమానుడు సజ్జనుడుముఖమునకు సమానుడని యెరుగవలెను.

౧౮. లోభివానిజంప లోకంబులోపల।
మందువలదు వేరె మతముకలదు।
పైకమడుగ చాల భగ్గునపడిచచ్చు।
విశ్వదాభిరామ వినర వేమా॥

తా॥ లోభియైనవానిని చంపుటకు యేయొక్క ఔషధములు లేదు యిక వేరువిధ మొకటున్నది అది యేమనగా లోభిచోటునకుబోయి తనకు ద్రవ్యము యధికముగా గావలెననియడిగినమాత్రంబులో వానిప్రాణంబు బోవునుగాని యొక టానున్న నివ్వడు గనుక లోభిని చంపుటకు ద్రవ్యం బడుగుటయే తగుబాటి ఔషధంబని యెరుగవలెను,

౧౯. అజ్ఞానమె శూద్రత్వము।
సుజ్ఞానమె బ్రహ్మమనుట శ్రుతులనువినరా।
అజ్ఞానముడిగి వాల్మీకి।
సుజ్ఞానపుబ్రహ్మమందెజూడర వేమా॥

తా॥ తనబుద్ధితానెరుగకనే మూఢత్వమనుకురు. శూద్రుడనయును వ్రదమునకు పామరుడనియర్థము. యిదియెనదున్న యెరుగక జాతిభేదంబులు

వహించుకొని బ్రాహ్మణులకుగాని యితరులకు యోగమనుష్టాన జపతపములు చేయకూడదని బైరంగముచేసియున్నారు ఆదొంగతనమును అందరు ... తెల్లపరచియున్నారు.

... నికైనాను అజ్ఞానముయుండువరకువానిని శూద్రుడని పిలువవచ్చును బ్రహ్మజ్ఞానములభించినపిమ్మట వానినిశూద్రుడనిపిలువక బ్రహ్మజ్ఞానియని బిలువ వలెను యది యెట్లనగా వన వేటరులైన వాల్మీకులు యనువారు తనకు అజ్ఞానముబోయి జ్ఞానము ఉదయించిన పిమ్మట బ్రహ్మ ఋషియని పేరు వహించి యెల్లవారికద్ద పూజితుడై యుండెను గనుక నీచకులస్థుడైనాను జీవైక్యసంధానము అనుసరించినపిమ్మట వారిని బ్రహ్మజ్ఞానియనిచెప్పుటకు సందేహము లేదు. గొప్ప కులస్థుడైనాను బ్రహ్మజ్ఞానము లేనియెడల వానిని శూద్రుడని చెప్పుటకు ఆక్షేపణము లేదుయని యెరుగవలెను.

౧౬. బొందియెవరిసొమ్ము పోషింపవలదురా|
ప్రాణమెవరిసొమ్ము భక్తిచేయ|
ధనము యెవరిసొమ్ము ధర్మమేతనసొమ్ము|
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ ఈదేహము యెవనికి వశమని సకలపదార్థములవల్లపోషింపవలెను ప్రాణము యెవరిదని మనము భక్తి యనుష్టించవలెను ద్రవ్యము యెవరిదనిమనము చెప్పిపెట్టవలెను, యేలనగా మనకు యెన్నిజన్మంబులు ప్రాప్తంబులభియించెనో యెన్నిజన్మంబులు భక్తి యనుష్టించియో యెరుగము మనముజన్మమెత్తినప్పుడు ద్రవ్యమేదైన యెత్తుకొనివచ్చినామ లేక ప్రాణముబోవునప్పుడు మనతో కూడను యేమైన ఎత్తుకొనిపోతామ లేదుగదా యివి యన్నియువిడచి ప్రాణము బోవునప్పుడు మనతోటిచెడుగుణంబులు మంచిగుణంబులుమాత్రముకొనిపోవుచున్నాము గనుక మనము బ్రతికియుండగానే మనకు కూడినంతవరకుధర్మముచేసి గొప్పపుణ్యము సంపాదించుకొనవలెను.

౧౭. వెఱ్రివానికైన వేషధారికినైన।
రోగికైన పరమయోగికైన।
స్త్రీలఁజూచినపుడు చిత్తంబు రంజిల్లు
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ పిచ్చిపట్టియుండువానికైనాను వేషధారికైనాను కుష్ఠరోగికైనాను జీవయిక్యసంధానంబును నిష్ఠానుసారంబు చేయునట్టి యోగికైనాను సరి స్త్రీలఁ జూచినంతమాత్రంబున మనంబు చలింపక యుండకపోదని యెఱుఁగవలెను.

౧౮. చిత్తశుద్ధిగలిగి చేసినపుణ్యంబు।
కొంచమైననదియు కొదవగాదు।
విత్తనంబు మఱ్ఱి వృక్షంబునకు నెంత।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ మఱ్ఱివిత్తనము చిన్నదిగానున్నప్పటికిన్ని వృక్షము యేలాగు ప్రబలించియున్నదో ఆలాగు చిత్తశుద్ధిగల్గియనగా నిర్మలమనస్సుగల్గి చేయునట్టి ధర్మము మంచిసుఖంబిచ్చి యశస్సును పూర్తికరము చేయును.

౧౯. రాజవరులకెల్ల రణరంగముల చింత।
పరమమునులకెల్ల పరమచింత।
యల్పనరులకెల్ల నతివలపై చింత।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ క్షత్రియులకు యుద్ధరంగంబున చింతగలుగును యోగీశ్వరులకు మిన్నదు పరము గలుగునాయని చింత జ్ఞానంబులేని మూఢులకు యనగా యజ్ఞానపురుషులకు స్త్రీలపై సదాకాలమున్ను చింతయగునని యెఱుఁగవలెను.

౨౦. తల్లిదండ్రిమీఁద దయలేని పుత్త్రుండు।
పుట్టనేమి వాఁడు గిట్టనేమి।

పుట్టలోన చెదలు పుట్టదా గిట్టదా।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ పుట్టయందు చెదులు పుట్టినను ప్రయోజనంబేమి యవియన్నియు చచ్చినాను మనకు నష్టమేమి ఆలాగుగా తల్లితండ్రులయొద్ద ప్రియము లేని పుత్రుండు యుండినేమి లేక చచ్చియున్న ప్రయోజనమేమి యేలనగా మనము తండ్రిబిందువల్ల తల్లిగర్భమందు ఉద్భవించి అవయవములు వృద్ధి జెందువరకు నవమాసములు గర్భమందు మోసి అనేక కష్టదశలన్నియు గలిగి మనలను ప్రసవించి మనకుగావలసిన ఉపచారంబులు చేసి పెంచిన తల్లితండ్రియొద్ద ప్రియములేకపోతే అటువంటి పుత్రుడు యుండినేమి వాడు చచ్చిన ఫలితమేమి యని భావము॥

౨౧. సత్యమమరియుండ జ్ఞానమమరియుండు।
జ్ఞానమమరియుండ సత్యముండు।
జ్ఞానసత్యములను సమమైన ద్విజుడగు।
విశ్వదాభిరామ వినర వేమ॥

తా॥ సత్యమైన క్రియ యెచటయున్నదో యచట జ్ఞానమున్ను గలిగి యుండును యెచట జ్ఞానము గలిగియుండునో యచటనె సత్యమున్ను స్థిరమైయుండును యెవనివద్ద సత్యమున్ను జ్ఞానమున్ను యమరి యున్నదో వానిని ద్విజుడనిన్ని బ్రహ్మమనిన్ని వాడబడుదురు.

(ఏలననగా) “సత్యం మాతా పితా జ్ఞానం” యని చెప్పినట్లు నీతి శాస్త్ర ప్రకారము యదార్థమయినది తల్లిలాగున్ను యుంటున్నదని చెప్పి యున్నది యబద్ధము చెప్పని పురుషుండు జ్ఞానస్థుడుగా యుంటుడు యబద్ధము బలుకువాడు యెకప్పుడున్ను జ్ఞానస్థుడుగా నేరడని భావము.

౨౨. దానమొసగుకన్న ధ్యానంబు మరి యెచ్చు।
ధ్యానమొసగుకన్న తెలివి యెచ్చు।

తెలివికన్ననాశ తెగవేసినదియెచ్చు।
విశ్వదాభిరామ వినరవేమా॥

తా॥ భక్తులకున్ను బీదలకున్ను తనకు సాధ్యమయినయంతవరకు ధర్మముచేయుటవల్ల కలుగు ఫలముకంటె పరమేశ్వరునిధ్యానముచేయుట మిక్కిలిసుఖము. ధ్యానముచేసి కలుగు సుఖముకంటె జ్ఞానస్థుడౌటమిక్కిలి సుఖము. అట్లు జ్ఞానస్థుడు కలుగుటకంటె యీషణాదిపాశములు కోసి సంబంధములేకయుండుట మిక్కిలిసుఖంబనియెరుగవలెను.

౨3. గాలిలేనిదీప కళికసంతతనంబున।
నలలునుల్లులేని జలధిరీతి।
నిశ్చలాత్మ మెన్న నిర్వికారంబున।
నుండెనేనిముక్తి యొనరువేమా॥

తా॥ గాలిలేనిచోటునయుండుదీపమెట్లుకదలకయుండునో లేక అలలులేనిచోటున సముద్రజలము-యెట్లుకదలకయుండునో ఆలాగుసుఖదుఃఖములనుభవించి సంబంధములేక వెరచియుండు ఆపురుషునిజీవన్ముక్తుడని జ్ఞానులుచెప్పుదురు.

౨౪ మంటలోహమునను మానుశిలలయందు।
పటముగోడలందు పరగనిసుక।
జెట్లనంటనట్లు వెలుగు దేహముజీవి।
విశ్వదాభిరామ వినరవేమా।

తా॥ ఎచట అగ్నియందు యినుము మొదలయిన లోహములు కాచేటప్పుడు రెండున్ను కలిసియెట్లుయుండునట్లుతోచుచున్నదో ఆలాగున్ను ఇనుప ఆణిచెట్టునందుగొట్టిచూడగా ఎటుచేరినట్లుయుంటున్నదో ఆలాగున్ను గోడయందుబొమ్మవ్రాసిచూడగా ఎట్లాయమరియుంటున్నదో ఆలాగున్ను వృక్షమునందియందుగలిగి రెండువకటిగా ఎట్లుయుంటున్నదో ఆలాగున్ను

యివియన్నియువిచారణకుఅట్లు యొకటితో యొకటి సంబంధము లేక యున్నదో ఆలాగు ఆత్మయూపునను దేహముసందు కలసియుండునట్లు చూపి కర్మాదివిషయములకు తాను సంబంధపడకుండసాక్షిభూతముగా యుంటున్నదని ఎరుగవలెను.

౨౫. అనగననగ రాగ మతిశయిల్లుచునుండు।
తినగతినగ వేము తీపునుండు।
సాధకమునబనులు సమకూరు ధరలోన।
విశ్వదాభిరామ వినర వేమ॥

తా॥ సంగీతముఅభ్యాసముచేయును చేయును రాగము అధికసుఖంబుగాయుండును వేముఅనుతినను తినను వాడుకవల్ల మధురముగాయుండునుగను కయా ప్రపంచమందు అభ్యాసమువల్ల యేకార్యమున్ను సాధ్యమవుతున్నది అభ్యాసమువల్ల సాధించనియొక కార్యమును లేదని భావము.

౨౬. అడవితిరుగ లేదు యాకసమున లేదు।
యవనితీర్థయాత్ర యందు లేదు।
యొడలుశుద్ధిజేసి యొడయనిచూడరా।
విశ్వదాభిరామ వినర వేమ॥

తా॥ యేకవిధముంపు యొంటరిగా అన్నపానాదులను వెరచి వాయువు భక్షణము చేసుకొని తిరుగుటవల్ల మోక్షము చిక్కదు యిదిగాక ఆకాశమున యున్నదని యాగాది కర్మములు చేయుటవల్ల ఆపేరానందము జూడ జొప్పుటలేదు లేక గంగా యమునా, సరస్వతీ, మహానది, కృష్ణా, కావేరి, గోదావరి, యనునట్టి గొప్పనదులయందు స్నానము చేసి దేహశుద్ధి జేయుటకై యాత్రజేయుటవల్ల యేమియు ప్రయోజనము లేదు తారకమును యనుసరించిసాంఖ్యవిచారంబున దేహ తత్వములను పరిశోధించి ఆత్మా అనాత్మా యనియెరిగి అమనస్క భావంబున అద్వైతమైన పరమచైతన్యమూర్తిని జూచినగాని మోక్షానందము లభించదనుట

౨౭. కడుపునిండ నుధను గ్రహియించువానికి
పాలమీద నేల భాగ్యమునను।
తత్వమెరిగినట్టి తత్త్వజ్ఞునకు లేటికో।
విశ్వదాభిరామ వినురవేమ॥

తా॥ కడుపునిండునట్లుగ నవనీతము తినువానికి పాలవల్ల యేమిప్రయోజనము అలాగుసాంగత్యముయొక్క నిశ్చయమును యెరిగివాటియందే యుంచియుండువానికి శాస్త్రవిచారణవల్ల యేమిప్రయోజనమున్నదియని యెరుగవలెను.

౨౮. ఉత్తమోత్తముండు తక్కువనుచు జిలమీద।
మహిమచూపువాడు మధ్యముండు।
వేషధారియుదర పోషకుండధముండు।
విశ్వదాభిరామ వినురవేమ॥

తా॥ తత్వములను సాధనపరచి పరమ చైతన్యమును దర్శించి బయలుజూపకయుండువారు ఉత్తముండు.

తనయొక్కమహిమనుజూచి లోకంబున తన్నుమెచ్చునట్లు చేయువాడు మధ్యముండుతనవద్దయధార్థస్థితి లేకపోయినను వేషముధరించి ప్రసిద్ధిపరచుకొనికడుపు పెంచికాలముగడుపువాడు అధముండుయని యెరుగవలెను.

౨౯. హృదయమందునున్న యీశుని జెలియక
శిలలకెల్ల మొక్క జీవులార।
శిలలనేమియుండు జీవులందేకాక।
విశ్వదాభిరామ వినురవేమ॥

తా॥ హృదయమందుండునట్టి పరబ్రహ్మమును సాధనమువల్ల శోధించిజూడక రాళ్ళకుమ్రొక్కుటవల్ల యేమిప్రయోజనము లేదు

రుచేయబడ్డదని యెరుగక అవియో నిర్జీవియని తెలియకపరబ్రహ్మము ఆ బొమ్మయందుయుండునా యొకప్పుడునుయుండదుమీవద్దయుండు పరబ్రహ్మమును శోధించి చూడకూడదా వాటివల్ల మీకు మోక్షానందముగలుగునా రాళ్ళగోరుటవల్లమీకు రోమిఫలితము గలుగుచున్నదని ఎరుగుము.

౩౦. గంగగోవుపాలుగంటెడైననుచాలు।
కడవెడైననేమి ఖరముపాలు।
భక్తికలుగుకూడుపట్టెడైననుచాలు।
విశ్వదాభిరామవినురవేమా॥

తా॥ గోవుయొక్క పాలు యొక గరిటెడుచిక్కినాను చాలు యని పానమునకు యోగ్యతగలిగయున్నరుచిగాయున్నయుంటున్నదిగార్ధభము యొక్క పాలుయొకకుండకునిండు చిక్కినాను ఏమిప్రయోజనము యధికముగా పానముచేసినయెడల దేహమునకు అపాయము సంభవించును త్రాగుటకు రుచికరంబులేదు అలాగేమిక్కిలి ఉపచారముతో అన్నము యొక పిడికెడుపెట్టినాను యనియే ప్రియముఉపచారములేక పంచిపదార్థములతో పెట్టినయున్నము ప్రియముగానేరదు యని భావము.

౩౧. కాకిగూటిలోన కోకిలమున్నట్లు।
భ్రమరమగుచు పురుగుబ్రతికినట్లు।
గురునిగొలుచువెనుకగురువుతానౌనయా।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ కాకియొక్కగూటినందుకోకిలములుపెరిగినట్లు కోళవియొక్క నాథంబునయొకపురుగునుకొనిపోయి పెట్టుకొని వాటిస్వరూపమునుమార్చి తనరూపము వానికిచ్చి బ్రతికినట్లుగాచూపైనపరబ్రహ్మమునుసాధనంబున ధ్యానించి క్రూరమైన ఆశపాశములను త్రోచి స్తంబన యోగసారమందు యదార్థమును తెలిసి నిష్టసాధనమువల్ల మోక్షదీపముగని అద్వైతుడై పరమాత్మస్వరూప్రజ్ఞాతుడు.

3౨. మాడదిద్దవచ్చు మఱినెక్కు లేకుండ।
దిద్దవచ్చు రాయి తిన్నగాను।
మనసు దిద్దరాదు మహి నెంతవారికి।
విశ్వదాభిరామ వినర వేమ॥

తా॥ చిత్తమందు యేయొక్క సంకటము లేకుండగా యుంటునట్టుల పలుకులవల్ల దిద్దవచ్చును మిట్టపల్లములయిన రాతిని దినదినము ఆయుధములవల్ల శుద్ధిపరచవచ్చును అయితే లోకచింతయునెల్ల వెరచినపిమ్మట విచారణవల్ల వారిని త్రిప్పుటకు తరముగా నేరదు.

33. మనసునందు ముక్తిమలయుచునుండంగ।
మనసు నెఱుగ లేక మనుజులెల్ల।
మనసు సంటలేక మాయమైపోదురు।
విశ్వదాభిరామ వినర వేమ॥

తా॥ మనస్సునందు గల్గినముక్తి యేమార్గమందు పలయుంచియున్నదో ఆమార్గము నెరుగక చంచలంబున బడి మనుష్యు లనేకులు పల యను పాశబంధంబునచిక్కి యనేకవిధకష్టములకులోబడియున్నారు యివియన్నియు తెలియక యేలమాయలందు జిక్కవలెనని భావము.

3౪. మనసు ముక్తియనుచు మదినెఱుంగగలేరు।
మనసు చేతదగిలి మాయమైరి।
మనసు తానె యైన మర్మజ్ఞుడగు యోగి।
విశ్వదాభిరామ వినర వేమ॥

తా॥ మనస్సు పరిశోధించగా ముక్తిస్వరూపమానని యెరుగక లోకమందు మానవులు మనస్సుయొక్క క్రియలకులోబడి మోసపోతున్నారు గనుక సాంగత్యమువల్ల మనస్సు తన స్వరూపమయితే జీవన్ముక్తుడైన యోగీశ్వరుడౌతాడు యిదిగాక యితరవిధములు లోకమందు ఆత్మస్వరూపమౌటకు యిక లేదు.

తే.గీ. నిన్నుజూచుచుండనిండునుతత్వంబు।
తన్నుజూచుచుండతగులుమాయ।
నిన్నునెరిగినపుడెతన్నుతానెరుగును।
విశ్వదాభిరామవినురవేమ॥

తా॥ ఓపరమాత్మా ! నామరూపక్రియారహితమైననిన్ను సాంఖ్య అమనస్కాందమనునిష్టయందు జూచువరకుఅఖండితపాపము పరిపూర్ణముగా యున్నది బహిర్ముఖముగా లోకమునుచూడగా లోకపాశము బంధమగు తున్నదిలోకమాయలువృద్ధికరమగుతున్నదిగనుక ఓపరబ్రహ్మస్వరూపుడా నిన్నుగనువరకుయీమాయసంబంధమునీటిగుబ్బయనితననిజస్వరూపమును యెరుగవలెను.

తే.గీ. గాలిగాలికలసె గగనంబుగగనంబు।
మన్నుమన్నుకలసె మంటమంట।
నీరునీటకలసె నిర్మలంబైయుండె।
విశ్వదాభిరామ వినుర వేమ॥

తా॥ ఈదేహము అయిదుభూతములవల్ల గలిగినదిఅవిఏవియనగా ఆకాశము వాయువు అనిలము జలము, భూమియనుయీపంచభూతముల యొక్క వికారముగల యీదేహము ముందులాగేగాలితో గాలియున్ను జలముతోజలమున్ను మంటితోమన్నున్ను అగ్నితోఅగ్నియున్ను గలసి నిర్మలమైనఆత్మమాత్రము వెనుక మిగులును గనుక యీ పంచభూతముల అయిక్యమైనదేహముసతమనినమ్మకవిషయాదిగుణములనువిరచి పరబ్రహ్మమునుజేరులాగుసాధనములనుచేసి(అహంబ్రహ్మ) యనువాక్యమునకులక్ష్యార్థముగాపరబ్రహ్మానందజ్యోతినిధ్యానించిఆనందమై లోకబంధములేక తానుపరమాత్మస్వరూపుడనిఎరిగిసుఖదుఃఖములు దేహమునుచేసినదనిసంతోషమున్ను వ్యాకులమున్ను చెందకపరమపై తన్మయుడై అఖండస్వరూపుడై మాయారహితుడై యుండెమంచికార్యము.

౩౭. వెతుక వెతుక దొరుకు వేదాంత వేద్యంబు।
వెతుకు వానిదాను వెతుకుచుండు।
వెతుకి నేర్చిపట్టి వెరవర్లుగలరొకో।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ మనము వేదమందు చెప్పియుండునట్టి ముఖ్యమైన పరబ్రహ్మమును ధ్యానించ ధ్యానించ చిక్కును ఆ పరబ్రహ్మమున్ను యెవరు మనలను ధ్యానించుచున్నారో యని తానున్ను జ్ఞానదృష్టియందు చూచుచున్నాడు గనుక యీలోకమందు శ్రవణాదిన నిదిధ్యాసానుసార తత్త్వమ్ములాగు ధ్యానము చేయునట్టి బ్రహ్మజ్ఞానులు యుంటున్నారా యని భావము.

౩౮. తనువు వలసిన తావలమును।
తనువు వలవక యున్న తన్ను తావలవడిలక।
తపపటాటోపంబులు।
తన మాయలు పనికి రావు ధరలో వేమా॥

తా॥ తాను నామరూప క్రియలు లేక ఆ మహానుభావుని సాంగత్యము వల్ల ధ్యానించి అమనస్కంథము వల్ల సాధించగా తాను (పరబ్రహ్మము) అనిజ రూపును వెతకి వానితో కలసి అఖండాకారమై చేయును ప్రకృతి సంబంధమైన మాయలో జిక్కి జ్ఞానము చూడక పరబ్రహ్మమును వెతకని వానికి తాను వానికి జిక్కక దూరమందుండి సాక్షిరూపముగా యుంటురుగనుక ఓ పురుషులారా మీరు యొక్క మాయ క్రియలున్ను కపటోపాయములున్ను వాన్ని చేసులాగు మార్గమును చూపను వాటిని శీఘ్రము విడచి త్రోయుము తత్త్వజ్ఞానమున్ను అనుసరించుము.

౩౯. స్వానుభూతి లేక శాస్త్ర వాసనలచే।
సంశయంబు చెడదు సాధకునకు।
చిత్రదీపమున్ను చీకటి జెడనట్లు।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ కొందరు శాస్త్రప్రభావమువల్ల ఆత్మానుభవము సాధించినవారి లాగు అభినయించి తాను చదివిన ప్రసిద్ధివలన జ్యోతిని చూచినట్లు మాట్లాడుదురు అట్లు మాట్లాడిన దానివల్ల గలుగు ప్రయోజనమేమి విద్వాంసుడని గాని జ్ఞానిగా నేరడు అట్లు శాస్త్రవిచారణవల్ల జ్ఞానిగానుండ వలెనంటే పటముం వ్రాసియుంచు చిత్రదీపములాగు అంధకారమైన చీకటి తొలగితె చదివినమాత్రమున బ్రహ్మజ్ఞాని యనబడుతుడు.

౭౦ ఉర్విజనులు పరమ యోగీశ్వరునిగూడి।
తెగడువారుగాని తెలియలేరు।
అమృతమాదిరుచుల హస్తమేమెరుగదు।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ అమృతము మొదలయిన రుచిగల పదార్థములను మన చేతియందు మొత్తియున్న ఆ చేతులు వాటియొక్క రుచులను యెట్లు యెరుగదో ఆలాగు ఈ ప్రపంచమందుండు మానవ జనులు శ్రేష్ఠమైన యోగీశ్వరులను యనుసరించి వారి భక్తి శుశ్రూషలు తృప్తిజేసి జ్ఞానభావము తెలియజాలక వారియొక్క గుణాతిశయములు యిట్టివని యెరుగక నోటికివచ్చినంతవరకు దూషణచేతురు యని భావము.

౭౧ మగని కాలమందు మగువను కష్టించి।
సుతులకాలమందు సుఖము పొందు।
కలిమిలేమి రెండు కలదెంత వారికి।
బలిమి పుత్రబలిమి వేమా॥

తా॥ స్త్రీయైనది తన పెనిమిటి కాలంబున అన్నవస్త్రంబునకు కష్టపడి నయొకల పిమ్మట పుత్రుల కాలంబున సౌఖ్యబడును గనుక స్త్రీలకు పుత్రభాగ్యము తప్ప యిక వేరుభాగ్యము లేదని భావము

౭౨ ఆసనములు వేరు సారంబు యొకటి।
సత్యనిష్ఠ వేరు సత్యమొకటి।

పరమరుచులు వేరు భావ్యుండుయొక్కండు।
విశ్వదాభిరామవినురవేమా॥

తా॥ ఆరువిధములైన రుచులుయుండియున్న వాటియొక్కసారమంతయుయొక్కటే అవిఆయారువిధములైనరుచులనునాలుకదాయెరుగవలెను యదార్థమును తెలుసుటకుయనేకత్రోవలుయుండియున్న వీటియొక్కగుణము సత్యమునె బ కులుచేయును. యోగీశ్వరులు మొదలయినవారు నామరూపక్రియలలోని విత్యాసమైన దేహముగలదిగాయున్నను వారిలోయుండునట్టిపరమాత్మస్వరూపముఅస్పష్టమైయుండెను.

౪౩. ఇట్టికనుల బ్రహ్మకెట్లుచూడగవచ్చు।
చూచుకనులు వేరు చూపు వేరు।
చూపులోనమరచి చూడంగవలనదా।
విశ్వదాభిరామవినురవేమా॥

తా॥ మాయ ప్రకృతియందు లోబడి అశయను యెమునిపాశంబున కట్టుబడి సముసారమనునట్టి నరకమందుబడి తత్తళించుకొనివాటికేమి చేయగావృద్ధియగునుయనియెంచి కామాది ఆరుదొంగలనుదాయాదులుగా జేసుకొనివారుతనమీదు ద్వేషము జెందబోతారనిభయమువల్ల వారిమనస్సునెప్పించకకోరినంతమాత్రంబునపనిపాటుచేయజ్ఞానేంద్రియము మొదలయ్యువవి తనకుఅయిక్యముగాయుండు మనుష్యుడుయీకామకంటియందు బ్రహ్మమునుచూడకోరితేఎట్లుచూచుతుడుఅట్లు బ్రహ్మను చూచుటకుజ్ఞానమనుకంటి వల్లఏకచూపుగానిలచిలోకమాయలను మరచిచూచినయెడలఆక్షేపణలేక పరబ్రహ్మనుదర్శనమొనదుతును లేనియెడల ప్రయోజనము లేదుయని యెరుగవలెను.

౪౪. దూలములనుబోలు। దురవస్థలనుయెల్ల।
రోసియాసలన్ని కోసివేసి।

వాసనలుతీగినవాడెపో బ్రహ్మంబు।
విశ్వదాభిరామవినుర వేమా॥

తా॥ మూలములాగుండు జాగ్రత స్వప్నసుషుప్తి యనుమూడు అవస్థలను త్రోసి ధనేషణ, ధారేషణ పుత్రేషణ యనుమూడు ఆశలను తెగగోసి లోకవాసన శాస్త్రవాసన దేహవాసన యను మూడు వాసనలనుమూలయం దుత్రోసినవారెవరో వారు మహానుభావులు వారిని బ్రహ్మముని చెప్పవచ్చును.

౮౯. జీవమేషనుండుభావమెక్కడనుండు।
కాపురంబుయేడకదసియుండు।
దనరుచున్నయట్టిస్థలమేల తెలియదు।
విశ్వదాభిరామవినుర వేమా॥

తా॥ ప్రాణము యెచటయున్నది బుద్ధియెచ్చోటయున్నది జీవుడున్ను బుద్ధియున్ను ఎచ్చోటకలసియున్నది జీవభావములు రెండున్ను చేరియుండుచోటు ఎవరు తెలియజాలరు అవి తెలిస్తేగదా జీవన్ముక్తులౌదురు.

౯౦. ధనముకూడబెట్టి ధర్మంబుచేయక।
తాను తినక లెస్స దాచుకాక।
తేనెనీగ గూర్చి తెరువరికియ్యదా।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ తేనయీగ అనేకమైన పుష్పములలో యుండు తేనను కొనిచేర్చి పరులకు యిచ్చునో ఆలాగులోభియైనవాడు ద్రవ్యము చేర్చిపెట్టి బీద సాధులకు ధర్మము చేయక యున్న తనకడుపునకు తినక యున్న యొకచోట పూడ్చిపెట్టుదురు అద్రవ్యము దొంగలకో లేకపరులకో యిచ్చినిలచుతున్నగను క దనార్జనము చేసినపిమ్మట ఆత్మద్రోహము చేయక తనకు కూడినంతవరకు పరోపకారము చేసి కాలము గడుపుట మంచియుక్తము.

౮౨. ఇచ్చేవారలసంపద।
మెచ్చేది కాని లేదోల మికలుగు॥

గురువను చుదను జెప్ప గురిగాద దెందును।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ బ్రాహ్మణుడు, క్షత్రియుడు, వైశ్యుడు, శూద్రుడు యను జాతులలో కౌపీనవస్త్రము, సన్యాసి మొదలైన వేషము ధరించు వారిని మతాచార్యులని జనులందరున్న ఆ వేషధారిని మిక్కిలి ప్రసిద్ధిపరచి పరమాత్మస్వరూపుని తెలిసినవాడని వారిని దర్శించి ఉడిగము చేసుకొనివచ్చుచున్నారు తనయొక్క మరణకాలము తనకు తెలియుని నీచుని అచార్యులని చెప్పినది జ్ఞానముగల వారికి అందముగాదు. జ్యోతిని చూచిన వారిని చూచి దర్శనము చేసిన మొదల బాగుయని భావము.

౫౮. మురికిలోన బుట్టి మురికిలోన పెరిగి।
మురికి బ్రతుకుకింత మురిపెమేల।
మురికి దెలిసినవాడు మురికిని బుట్టునా।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ దుర్గంధమునందె బుట్టి అశుచియైన మాయనందె పెరిగి తల్లడిల్లు వానికి దుర్గంధమైన మాయమైకమును గురించి తాను గర్వము జెందవలసిన కారణంబేమి. ఈ ప్రపంచసుఖము మహామాయా ప్రకృతియని యెరిగినవాడు మరల ఈ అశుచియందు బుట్టుతుడా బుట్టజాలడు యెన్ని దినములు అహంకారగృహము నందు పొల్లుతాడో ఆదినము మొదలు జన్మములు యెత్తిదాటీరవలెను ఎప్పుడు వాటియన్నియు గోసివేయుతున్నడో అప్పుడు దాజీవన్ముక్తుడౌతుడు.

౫౯. ఎనబది నాలుగులక్షలు।
యనబరగిన జీవరాసు లందుల మనుజుల।
జనియించు వితము తెలిసిన।
మనుజుండే వివేకియండ్రు మహిలో వేమా॥

తా॥ ఎనబై నాలుగులక్ష జీవరాసులలో మనుజులు యెట్లు బుట్టినారు యేవిధమువల్ల వారికి మనుజులను నామధేయము గలిగెను కులమువల్లనా

లేక వేషముల వల్లనా లేక జ్ఞానము తెలిసినందు చేతనా యిట్టి విషయములు చక్క-
గా తెలిసినట్టి మనుష్యులు లోకంబున సత్యవంతులని యెరుగవలెను.

౯౬. తల్లిగర్భమందు తా వెడలినప్పుడు।
మొలను బట్ట లేదు మొనసి చరాడ।
నడుము బట్టకట్టన ఘబాటుగాదకో।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ తల్లియుదరమందుండి బయలుపడునప్పుడు మనము నడుమునందు
యేదైన వస్త్రములు ధరియించుకొని వచ్చినామా లేదుగదా అటుయుండగా
పుట్టినప్పుడు లేని వస్త్రము మధ్య ధరించి తేనలు గురికినవ్వాగదా.

౯౭. కంటిమంటిచాత కాముని గెల్చియు।
వెంట బాము లేదు పెద్ద వేల్పు।
వెంటబాసినట్టి పెద్దలు కలరకో।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ కామమునకు అదిపతియైన మన్మధుని శివమూర్తి మూడవ నే
త్రమైన నెత్తికంటివల్ల దహించియు తాను విరహమును తాళజాలక ఋషిభా
ర్యలు మొదలయిన వారిని సయ్యోగము చేయుటకు ఆరంభించెను. అటువంటి
మహానుభావుండె అవిరహా వేదన సహించుటకు సాధ్యపడజాలక యుండగా
కామాది విషయాదులను విరచిన ధన్యులు యీ ప్రపంచమందు
యుంటున్నారా.

౯౮. అధరామృతము జూచి యన్నియు మరచును।
తరుణిరూపు జూచి తన్ను మరచు।
యోని జూచి పరము యోగము మరచురా।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ స్త్రీలయొక్క అధరామృతము జూచి పురుషులు లోక విషయ
ములను మరచెను స్త్రీలయొక్క రూపము జూచి తన్ను మరస్తున్నాడు స్త్రీల
యొక్క మర్మస్థానము చూచిన మాత్రంబున శ్రేష్ఠమైన జీవ ఆత్మను తానమం

తయుమరచిపోవుచున్నారు గనుక స్త్రీలయొక్క రూపమేకన్నునాశనము జే
సినట్టి క్రోధమైన భూతముగాయున్నదని యెరుగవలెను.

ఆ.వె. భర్తమోసెనొకడు భర్తమేసెనొకడు।
భర్తరొమ్మునయట్టి పరగనొకడు।
భర్తనోసినగాని ప్రభునిగాజూడడి।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ శివుడుమాయయైన గంగను శిరమునధరించుకొని యున్నాడు బ్రహ్మ సరస్వతిని నోటియందుబెట్టుకొనియున్నాడు విష్ణులక్ష్మిని రొమ్మునస్థాపించుకొనియున్నారుగనుక మనము త్రిమూర్తిస్వరూపములన్న హరిహరాదిబ్రహ్మాదులున్న మాయనువిడచి మోక్షమాయక చిక్కియున్నారుగనుక మాయనుత్రోసిపరబ్రహ్మచైతన్యమును పరమాత్మస్వరూపమని యెంచవలెను.

ఆ.వె. ఈతగింజవంటి యినుమంత యోనికి।
ఆశపడెడువాడు అల్పజనుడు।
దీనివిడచినట్టి ధీరులు యెవరయా।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ ఈతపండంతకొలతగలమర్మస్థానమును కోరువాడు మూఢుడు గాని జ్ఞానులుగారు మాయయైనయీసంబంధమును విడచిన మహానుభావులు యెవరైనలోకంబునయుండియున్నారాయని భావము.

ఆ.వె. నెలనెలకును యోని నెత్తురుగారును।
ఉష్ణమెత్తినపుడు పురుగుచీము।
ఉత్పత్తిదెల్లను యుచ్చగారుచునుండు।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ స్త్రీలకు నెలనెలకున్ను ముట్టుగలుగును గాక యధికరించగా చీముగారును యితరసమయంబున ఉచ్చగారుచుండును యింతటి దుర్గంధంబై యున్న చూచుటకుయుక్తము లేకయున్న వినుటకు యోగ్యత లేకయున్న యుండునట్టి మర్మస్థానమును పశువులు కోరుచున్నారే యెంతటి ఆశ్చర్యము.

౬౨. అత్తమామలు పుచ్చ యాలుగా జన్మించె!
ఆలుమగని పుచ్చ ఆయనుతుఁడు।
ఉచ్చ బ్రతుకు కింతల పుత్త్రాహమేలయ్యా!
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ మామ అత్తల పుచ్చలవల్ల తనకు భార్య పుట్టెను నాయకి నాయకు డు వీరి పుచ్చలవల్ల పుత్రుండు పుట్టెను యీ దేహము ఉచ్చవల్ల గలిగినదనిన్ని దుర్గంధము గలిగినదనిన్ని యెఱుగక అహంకారము కొనుటకు రీతి యేనా యని భావము.

౬౩. ఉచ్చలోను పుట్టి పుచ్చలోను పెరిగి!
ఉచ్చ కాశె సేయు వైరాసగలడె!
ఉచ్చ లోయు వాడు ఉత్తమయోగిరా!
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ ఉచ్చయందే పుట్టి ఉచ్చయందే పెరిగి మరల ఆ ఉచ్చద్వారము నకే కోరుచుండి మూఢులు యుంటున్నారు మాయామయమైన ఆ పుచ్చ ద్వారము ను వెరచువట్టివాడెవఁడో వాఁడు డా శ్రేష్టమైన యోగీశ్వరుఁడని తెలియవలెను.

౬౪. కచ్చలు కాములు కూడుక!
తచ్చంగా జగము పుట్టె తాతలనాడుఁ!
యిచ్చట కులజుండెవ్వఁడు!
నచ్చరితము అందరను చూచాఁర వేమా॥

తా॥ స్త్రీయున్ను పురుషుఁడున్ను యిద్దరు సంయోగంబున పూర్వీక మందుంచి యీ లోకము గలిగెను సంయోగంబున గలిగిన లోకంబున బ్రాహ్మ ణుండనిన్ని అనీచుఁడనిన్ని శ్రేష్ఠమైన విత్త్యాసము గలదా బ్రాహ్మణుఁడున్ను అస్థానము చేపుట్టెను. ఆనీచుఁడున్ను ఆ చోటునందే పుట్టెను మర్మస్థానంబున పుట్టినవారిద్దరి యొకని మేలనిన్ని ఇతరుల నుయీ సత్త్వము నిన్ని చెప్పుటకు అంద మా నా యందరున్ను స్త్రీలింగమున్ను పురుషలింగమున్ను టంకణము లేకుండ గా పుట్టినవారున్నారా గనుక యెంచ నున్నయొకే కులస్థులుగాని భేదమైన

కులముఒకప్పుడున్న లేదు ఈవిషయమునకలమైనవాడు యోచించకోరెదను

౬౫. తోలుతోలునబెట్టి తోమంగతోమంగ।
మురికిగారిగారి ముద్దగట్టు।
ముద్దచంకనుబెట్టి ముద్దాడనాయరా।
విశ్వదాభిరామ వినురవేమ॥

తా॥ చర్మముపై మరియొకచర్మముబెట్టి శుద్ధిచేసి సంచలించగాయ చటమురికియంతా చేరిముద్దగట్టెనుఆమురికిముద్దనుచంకను యెత్తుకొని అపేక్షనుజూపిముద్దు బెట్టి సంతోషబాష్పములు పలుకుచున్నామేయిది యేమి విపరీతము యీవిపరీతము యెవరైనను తెలుసుకొన్నారా.

౬౬. మలమూత్రరక్తాది మాంసకంపైన
ముట్టుకుండ నీళ్ళముంచవేల।
పైమురికిపోవును లోమురికిపోదయ్యా।
విశ్వదాభిరామ వినురవేమ॥

తా॥ మలము,మూత్రము,రక్తము,మాంసము మొదలయినవియు చేరియుండుముట్టు ఒకకుండజలమువల్లపోవునా?దేహముపై అమరియుండు మురికిపోవునుగాని లోభాగమందుండుపైచెప్పినసంగతులుతీరవు,మనము పై కిమాత్రముజలముపోసుకొన్నాము.శుద్ధముఅనగా లోభాగమందుండుమల ముమూత్రము చెడ్డరక్తము యింకయనేకవిషయములుఇలాగే వున్నదిలో భాగములోశుద్ధిచేసితేగానిశుద్ధియగును పైశుద్ధివల్లశుద్ధియగునా లోమురికి యీదేహము యుండువరకుయుండునుగానియొకప్పుడున్న శుద్ధిగానేరదు.

౬౭. ముట్టులోనెబుట్టి ముట్టునంటుకురోశి।
పట్టితీర్థమునాడు వాడుకాసి।
ముట్టకుండనీళ్ళ మునగినశుద్ధవునే।
విశ్వదాభిరామ వినురవేమ॥

తా॥శుక్లశ్రోణితమనునామధేయములుగలరక్తమువల్లమనముపుట్టి ఆరక్తమునెలనెలకుగారునపుడుఅవిమర్చ్యమని,ముట్టని,అంటకూడదని,జలక మాడినతర్వాతఅంటవచ్చుననిపేరుగా వయిత్వముపట్టి బాధపడుతున్నామే ;

షేమివింతఅవియెల్లప్పుడున్నులోపలయుండదా వారిని యంటవచ్చునా లేక యొకకుండజలమువల్లఆముట్టుబోవునా యిదియెఱుగుము.

౭౮. తరుణియంగమెల్ల పురుషుండెఱుంగును।
పురుషునవయవములు పొలతినెరుగు।
కోకగట్టుకొన్న పొలతికిశిగ్గవును।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ స్త్రీలయొక్క అంగమంతయుపురుషుడెఱిగియుంటున్నారుపురుషునిఅంగము స్త్రీ లెరిగి యుంటున్నారు పురుషుండెఱుగని యంగము స్త్రీలవద్ద ఏమియులేదు స్త్రీ లెరుగనియంగముపురుషునివద్దలేదు ఇట్లుండగావస్త్రము ధరించకపోయిన యెడల స్త్రీ పురుషునికిలజ్జయెట్లుగలుగును ఆవివరముఃనాకు తెలియలేదు.

౭౯. మాటమఱుగు శిగ్గుమనుజలోకంబెల్ల।
చీరమఱుగు సిగ్గు జెప్పనేల।
బట్టబైటసిగ్గు బండ సంసారంబు।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ ఈలోకంబున సిగ్గుయనుసంగతిమాటవల్ల యున్నదిగానియదార్థమైచీరయందు లేదు పురుషునికిసిగ్గు స్త్రీలు తనరహస్యస్థానమును చూడకూడదనిన్ని స్త్రీలయొక్క రహస్యస్థానముపురుషుడుచూడకూడదనిన్ని యిద్దరున్ను ఒకరికొకరుదర్శించినమాత్రంబునశిగ్గుకలుగునప్పుడు అపేక్షగలుగునా అపేక్ష లేకపోతేపుత్రులనుపుద్భవిస్తురా యోచించగాసముసారచింతనువినబైరంగమైనసిగ్గు లోకంబునయొకటియున్నలేదు.

౮౦. పుణ్యమంతయుగూడి పురుషుడై జన్మించె।
పాపకర్మమునబుట్టె పరగనతియు।
కష్టమూసతియనికనియు రోయరెలోగ।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ ముందుజన్మంబునచేసినపుణ్యవశంబునపురుషజన్మముమనకుగలిగెనుముందుజన్మంబునచేసినకర్మవశముచేవల్లస్త్రీ జన్మములభించినదిపాపకర్మమువల్లలభించిన స్త్రీ జన్మముమనియెరిగియింకయు స్త్రీపై యపేక్ష చెందుట

యోగ్యమాపాకర్మములు చేసితేమనకున్ను స్త్రీజన్మమువచ్చునని తెలియజాలి శాపమువల్లకలిగిన స్త్రీజన్మమును వెరచినిలువండి.

౨౧. కాంత మేనుజూచి కలవరపడియేరు।
కసుపులైనానిరోత కానలేరు।
యింతరోత బ్రతుకు యీ దేహమేలయా।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ స్త్రీలరూపమును చూచియేల యిష్టపడుతున్నారు ఆ దేహంబునయేమియున్నది పైచర్మముమూసియున్నదిగాని యిక వేరులేదు ఆచర్మమును జూచియే భ్రమతజెందెదరు కసుపులైనాపలయుంను దుర్గంధమునుకని పెట్టుము దుర్గంధముగల యీ దేహమును, అపేక్షబడి జీవించుటకుయిదియొక జీవనమావదలుము ఆ దేహమునుజూచి అపేక్షజెందవద్దు.

౨౨. కల్లుకిచ్చునట్లు చల్లకియ్యగ లేరు।
కొల్లకిచ్చునట్లు కూడువలేరు।
పుల్లకిచ్చునట్లు పుణ్యానికియరయా।
విశ్వదాభిరామ వినుర వేమా॥

తా॥ ఈలోకంబున మనుష్యులుమధుపానముచేయునట్టి ద్రవ్యము మజ్జిగ, పెరుగు యిటువంటిమంచివస్తువులకు శెలవుచేయుటకు మనస్సుయొక్కపుడున్నురానేరదు. ద్రవ్యముచేర్చిబెట్టి దొంగలకున్నువృధావేశ్యమునకున్ను శెలవుజేయునట్టిద్రవ్యముతాను తినజాలరు వేశ్య మొదలయిన దుర్వ్యసనములకు శెలవుచేయునట్టి ద్రవ్యమునద్విషయమునకొకప్పుడున్ను శెలవుచేయుచాలరనిభావము.

23. సతిసుతులిద్దరుకూడా।
సతియుకడ పవ్వళించిచన్నులు ముట్టి।
పతిజూడమీదిమాంసము।
సుతుడంతులపాలు ప్రేమజూచుర వేమా॥

తా॥ శిశువున్ను నాయకుడున్ను యొక స్త్రీనిమధ్యనుంచి యిరుప్రక్కలశయనించి సంతోషపార్వచేతనాయకుడుపయోధ్రతనుమాంసమనిన్ని నగడ్డయని మరుబునదలంచుతుడుశిశువువంటివాటియందుపాలును పానముచేతుడు ఆలాంగు తత్వముల బట్టి వెరువకొండగ జ్ఞానపాలు త్రాగవలెను.

౭౪. పతిసుతులిద్దరుకూడా।
సతియొద్దనువవ్వళించిసంతసదృష్టిన్।
సుతుడంటినపాలూరును।
పతియంటినయెల్లతాపుపదనకు వేమా॥

తా॥ పతియున్నుమాత్రుడున్నయిద్దగున్నస్త్రీకిరెండుప్రక్కలబవ్వళించగాసంతోషమైనపార్శ్వతోపుత్రుడు స్తనభారముసుయంటగాపాలు పుబరియగును పతియంటగా దేహమాద్యంతము తాన జ్వరము యధికరించును యనిభావము.

౭౫. కన్నులుపరసతికొప్పిన।
కన్నులగనుపాపదృష్టిగలియడమును వే।
సను [illegible] ఎడిచిన।
[illegible] డవలయుసహజము వేమా॥

తా॥ఇతరమైనస్త్రీలయొక్క కుంభమందముజూచిమనస్సువికారముకొనిమర్యోదనజెడియుందురుముందుగానేమనముపాలుతాగిగిన కుంభమనియోచించినిలచి తెబాగుఅటుయోచించినిలచి తెమనయొక్కప్పుడున్న తాప జ్వరముగలుగను।

౭౬. పడయునేర్పసలంజె బంగారమాశించు।
మూడకువలచునా మహిమకాక।
కొరక నేర్పసబట్టగోగికితే చేవునా।
విశ్వదాభిరామ వినురవేమా॥

తా॥ వ్యభిచారమును చేసి ద్రవ్యము సంపాదించు వేశ్య ద్రవ్యము సంపాదించుగా సిమనయొక్క వ్యర్థమాటలకు మోహించివచ్చునా అందరినిగొరుకుట్టియెనుప హాటని గోకితే కొరకకమానునాయని భావము.

౭౭. [illegible]టుడుతాకివేసివిడచి [illegible]ట్టినలంజె।
బీదవిటునిదగిలి ప్రియముచేయు।
కుప్పలోనిచొప్పకుక్కకన్నట్లాయు।
[illegible]శ్వదాభిరామ వినురవేమా॥

తా॥ కుప్పయందుండు పాదరక్షనుజూచి కుక్కమైనది ఎంతటి ప్రియతో కప్పకొని సంతోషించునోతలాగుపురుషునివద్దనుండి దెబ్బలు